




# తొలి సమయం

దిన పత్రిక

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 153 గురువారం 5-06-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..


## మానసిక రోగి మృతికి బాధ్యులెవరు?

**ఎర్రగడ్డ ఆస్పత్రిలో ఫుడ్‌పాయిజన్ బాధాకరం**
**వృద్ధ రైతును పోలీసు గెంటేయడం అమానుషం**
**చివరికి కోడెలకు ఆహారం పెట్టలేని దుస్థితి: హరీశ్**



**హైదరాబాద్/నర్సాపూర్, జూన్ 4:** మానసికవైద్యం పొందేందుకు ఆస్పత్రిలో చేరిన రోగులకు నాణ్యమైన భోజనంపెట్టలేని దిక్కుమాలిన స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని మాజీమంత్రి హరీశ్‌రావు అన్నారు. ఎర్రగడ్డ ఆస్పత్రిలో ఒకేసారి 70మంది ఫుడ్ పాయిజన్‌కు గురికావడం, అందులో ఒకరు మృతి చెందడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఫుడ్‌పాయిజన్ వల్ల మానసిక రోగి మృతికి బాధ్యులెవరు? ఆరోగ్యశాఖకు పట్టింపులేదా? అని బుధవారం ఎక్స్ వేదికగా ఆయన ప్రశ్నించారు. అలాగే,ఖానాపూర్‌లో తమ సమస్య చెప్పుకొనేందుకు తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లిన వృద్ధ రైతుపట్ల పోలీసులు అమానుషంగా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు. రైతుపై చేయిచేసుకున్న పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరారు. మెదక్ జిల్లా నర్సాపూర్ హరీశ్ మీడియాతో మాట్లాడుతూ వేములవాడ ఆలయ కోడెలకు కనీసం ఆహారం కూడా పెట్టలేని దుస్థితిలో రేవంత్ ప్రభుత్వం ఉందా? అని మండిపడ్డారు. రోజూ కోడెలు చనిపోతున్నా వాటిని కాపాడుకోలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉందంటే పాలన ఏ విధంగా సాగుతుందో అర్థమవుతోందన్నారు.

# స్థానిక ఎన్నికలపై నేడు స్పష్టత!

## భూ భారతి చట్టంలో పలు సవరణలు

**రిజిస్ట్రేషన్ స్లాట్ బుకింగ్ ఫీజు వసూలు,**
**సాదాబైనామా అంశాలపై మంత్రివర్గంలో చర్చ**
**ఉద్యోగులు, రైతాంగ సమస్యలపై తుది నిర్ణయం**
**కాళేశ్వరంపై విజిలెన్స్ కమిషన్ సిఫారసులపైనా..**



**హైదరాబాద్, జూన్ 4 :** రాష్ట్రంలో ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలపై గురువారం స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించాలనే దానిపై మంత్రివర్గ సమావేశంలో కీలక చర్చ జరగనున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం.. స్థానిక ఎన్నికలు జూలైలో ఉంటాయనే ప్రచారం జరుగుతోంది. క్యాబినెట్‌లో ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. మరోవైపు ఉద్యోగులు లేవనెత్తిన అంశాలు, వ్యవసాయ సీజన్ సమీపిస్తున్న నేపథ్యంలో ఆయా అంశాలపైనా చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నారు. ఉద్యోగుల డీఏలు, ఆర్థికేతర అంశాల పరిష్కారంపై ప్రభుత్వం ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చింది. ఈ అంశంపై క్యాబినెట్ భేటీలో చర్చించి నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉంది. ఇక రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో తీసుకువచ్చిన భూ భారతి చట్టంలో పలు సవరణలు చేసే అవకాశం ఉన్నట్టు సమాచారం. మొత్తంగా క్యాబినెట్ భేటీలో కీలక అంశాలు ఎజెండాగా ఉండనున్నాయి. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి మంత్రిమండలి కీలక చర్చ జరపనున్నట్లు తెలిసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అ?ధికారంలోకి వచ్చిన రెండు నెలలకే గ్రామపంచాయతీలతోపాటు ఆ తరువాత వరుసగా మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు, కొన్ని మునిసిపాలిటీల పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. వీటిలో సర్పంచ్‌ల పదవీకాలం 2024 ఫిబ్రవరికే ముగియగా.. అప్పటి నుంచి గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన నడుస్తోంది. సర్పంచ్‌లు లేకపోవడంతో పంచాయతీలకు కేంద్రం నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు దాదాపు రూ. 1,600 కోట్ల వరకు నిలిచిపోయాయి. రాష్ట్రంలో కులగణన సర్వే నిర్వహించిన ప్రభుత్వం.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, దాని ప్రకారమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. సర్వే వివరాలు వచ్చిన తరువాత స్థానిక సంస్థల్లోనే కాకుండా విద్య, ఉపాధి అవకాశాల్లోనూ 42 శాతం ఇవ్వాలని నిర్ణయించింది. అందుకోసం ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలను ఏర్పాటు చేసి.. ఈ రెండు బిల్లులు ప్రవేశపెట్టి ఆమోదించింది. అయితే ఈ బిల్లులు అమల్లోకి రావాలంటే పార్లమెంటు ఉభయసభలు ఆమోదం తెలపాల్సి ఉంది. కానీ, రిజర్వేషన్లు 50 శాతం మించకూడదంటూ సుప్రీంకోర్టు గతంలో తీర్పు ఇచ్చింది. వాటిని అ?ధిగమించాలంటే కేంద్రం పార్లమెంటులో ఆమోదించాల్సి ఉంది. ఆ తరువాత వాటిని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతోంది.

## స్వదేశీ ఆయుధాలతో సత్తా చాటాం

**కేంద్ర మంత్రివర్గ భేటీలో ప్రధాని మోదీ వెల్లడి**
**సిందూర్‌పై రక్షణ శాఖ ప్రజెంటేషన్**



**న్యూఢిల్లీ, జూన్ 4:** మన దేశీయంగా అభివృద్ధి చేసిన ఆయుధాలతో ఆపరేషన్ సిందూర్‌లో సత్తా చాటామని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కాలానుగుణంగా యుద్ధ తంత్రాలు మారుతూ వస్తున్నాయని.. ఇక ముందు భారత్‌లో 'మేకిన్ ఇండియా' ఆయుధాలు, వ్యవస్థలకే ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. బుధవారం ఢిల్లీలో ప్రధాని మోదీ నేతృత్వంలో మూడున్నర గంటల పాటు కేంద్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత మంత్రులతో భేటీ ఇదే తొలిసారి కూడా. పాకిస్థాన్‌తో ఉద్రిక్తతల సమయంలో భారత్ చూపిన సత్తాపై ఈ భేటీలో ఒక ప్రజెంటేషన్ ఇచ్చినట్టు సమాచారం. మన రక్షణ శాఖ చెప్పినదానికంటే ఎక్కువగా నష్టం జరిగినట్టుగా పాకిస్థాన్ స్వయంగా బయటపెట్టిన అంశాన్ని కూడా ఇందులో ప్రస్తావించినట్టు తెలిసింది. ఇక ప్రధాని మోదీ నేతృత్వంలో మూడోసారి సర్కారు ఏర్పాటై ఈ నెల 9వ తేదీకి ఏడాది పూర్తవుతున్న నేపథ్యంలో.. వివిధ మంత్రిత్వ శాఖలు సాధించిన విజయాలపై మరో ప్రజెంటేషన్ కూడా ఇచ్చినట్టు సమాచారం. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ, జలశక్తి శాఖ విజన్ 2047 ప్రణాళికలను వివరించినట్టు తెలిసింది. మరోవైపు దేశంలో ఏటేటా పెరిగిపోతున్న ఊబకాయం సమస్య, ఆరోగ్యకర జీవన శైలిని అనుసరించాల్సిన అవసరంపై ఆరోగ్య శాఖ ప్రజెంటేషన్ ఇచ్చినట్టు సమాచారం.

## దురుద్దేశంతోనే కేసీఆర్‌కు నోటీసులు

**బీజేపీ నేతలకు సిగ్గుంటే కాళేశ్వరానికి**
**జాతీయ హోదా తేవాలి: ఎమ్మెల్సీ కవిత**



**కవాడిగూడ, జూన్ 4:** రాష్ట్రంలో లక్షలాది ఎకరాలకు నీళ్లు ఇచ్చిన కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడాన్ని తెలంగాణ జాగృతితోపాటు తెలంగాణ సమాజం సహించబోదని తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. కేవలం రాజకీయ దురుద్దేశంతోనే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని, నీళ్లు, నిధులు తీసుకురావడం కేసీఆర్ చేసిన తప్పా? అని ప్రశ్నించారు. కేసీఆర్‌ది గట్టి గుండె కాబట్టే కాళేశ్వరం కట్టారని అన్నారు. ప్రాజెక్టుపై విచారణ చేపడుతున్నది కాళేశ్వరం కమిషన్ కాదని, కాంగ్రెస్ కమిషన్ అని ఆరోపించారు. మాజీ సీఎం కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వాడాన్ని వ్యతిరేకిస్తూ హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బుధవారం నిరసన దీక్ష, ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ఏపీ సీఎం చంద్రబాబు గోదావరి జలాలను తరలించుకుపోతుంటే సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. బనకచర్ల ప్రాజెక్టును ఆపమని లేఖ రాయడానికి ధైర్యం లేదా? అని నిలదీశారు. ఈ విషయమై వెంటనే అపెక్స్ కౌన్సిల్, కేంద్రానికి లేఖలు రాసి.. జలదోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏపీ సీఎం చంద్రబాబుపై ఆధారపడి ఉందని, అందుకే కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఏమీ మాట్లాడడం లేదని ధ్వజమెత్తారు.

## ఏడుగురు ఐపీఎస్ అధికారుల బదిలీ

**హైదరాబాద్, జూన్ 4:** రాష్ట్రంలో ఏడుగురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేశారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు బుధవారం ఉత్తర్వులిచ్చారు. శిఖా గోయల్‌ను సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్‌గా నియమించారు. చారుసిన్హాకు సీఐడీ అదనపు డీజీగా బాధ్యతలు అప్పగించారు. హైదరాబాద్ సిటీ ఎస్‌బీ డీసీపీగా ఉన్న ఎస్.చైతన్యకుమార్‌ను సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీగా నియమించగా, ఆ పదవిలో ఉన్న పాటిల్ కాంతిలాల్ సుభాషను కొమురంభీం జిల్లా ఎస్పీగా బదిలీ చేశారు.

## విజయోత్సవాల్లో ఘోర విషాదం!

**చిన్నస్వామి స్టేడియంలో తొక్కిసలాట..**

**11మంది మృత్యువాత.. 33 మందికి గాయాలు'**
**ఐపీఎల్ విజేతలను చూసేందుకు బెంగళూరులో పోటెత్తిన అభిమానులు**
**గేట్లు తీయడంతో భారీగా తొక్కిసలాట.. మృతుల్లో నలుగురు మహిళలు**
**న్యాయ విచారణకు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఆదేశం**



**బెంగళూరు, జూన్ 4:** బెంగళూరులో బుధవారం తలపెట్టిన ఆర్‌సీబీ విజయోత్సవ వేడుకల్లో ఘోర విషాదం సంభవించింది. పరిమితికి మించి వేలాదిగా క్రికెట్ యువ అభిమానులు పోటెత్తడంతో చిన్నస్వామి స్టేడియం గేట్ల వద్ద భారీగా తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో 11 మంది మృత్యువాతపడ్డారు. 33మంది గాయపడ్డారు. బెంగళూరు జట్టు (రాయల్ చాలెంజర్స్ బెంగళూరు) 18 ఏళ్ల తర్వాత తొలిసారి ఐపీఎల్ కప్‌ను గెలుచుకుంది. ఈ సందర్భంగా బెంగళూరులో పలు కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆర్‌సీబీ క్రికెటర్లు సాయంత్రం 6గంటలకు స్టేడియానికి చేరుకుంటారని నిర్వాహకులు ప్రకటించారు. స్టేడియం సామర్థ్యం 30-40 వేలు. కానీ, స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ, కెప్టెన్ రజత్ పటీదార్ సహా తమ అభిమాన ఆటగాళ్లను ప్రత్యక్షంగా చూసేందుకు మధ్యాహ్నం ఒంటి గంటకే లక్షమంది తరలివచ్చారని సమాచారం. మరో మూడు గంటల్లో ఇంకో లక్షమంది అక్కడకు చేరుకున్నారు. వారిని నిర్వాహకులు, పోలీసులు అదుపు చేయలేకపోయారు. దీంతో తొక్కసలాట చోటుచేసుకుంది. కార్యక్రమ వివరాలను ముందుగా అందించకపోవడం, అభిమానులకు నిర్దిష్ట మార్గదర్శకాలు జారీ కాకపోవడంతో ఈ దారుణం చోటుచేసుకుందని సమాచారం. మృతులలో నలుగురు మహిళలు, ఆరుగురు పురుషులు, ఒక చిన్నారి ఉన్నారు.

### స్టేడియం కాదు.. జన సంద్రమే..

షెడ్యూల్ ప్రకారం బుధవారం మధ్యాహ్నం ఒంటిగంటకు అహ్మదాబాద్ నుంచి ఆర్‌సీబీ క్రికెటర్లు బెంగళూరు చేరుకున్నారు. సాయంత్రం నాలుగు గంటలకు స్టేడియం సమీపంలోని విధానసౌధ తూర్పు ద్వారం వద్ద ఐపీఎల్ విజేతలకు రాష్ట్ర ప్రభుత్వం సన్మానం ఏర్పాటు చేసింది. అక్కడికి వేలాదిమంది వెళ్లారు. మరోవైపు, చిన్నస్వామి స్టేడియం చుట్టూ ఎటుచూసినా రెండు కిలోమీటర్ల మేర ఇసుకేస్తే రాలనంతమంది జనం కనిపించారు. వీరందరూ సాయంత్రం నాలుగు గంటలు దాటిన తర్వాత స్టేడియం గేట్ల వద్దకు చేరుకున్నారు. అప్పటికే అక్కడ ఉన్న వారి సంఖ్య లక్ష దాటిందని సమాచారం. అయితే, నిర్వాహకులు ఇదేం పట్టించుకోకుండా ఒక్కసారిగా 3, 12, 18, 19, 20 నంబరు గేట్లన్నింటినీ తెరిచారు. అంతే...వేలాదిమంది దూసుకుపోయారు. ఈ క్రమంలో చాలామంది కిందపడ్డారు.



వారిని తొక్కుకుంటూ మిగతావారు ముందుకెళ్లారు. పెద్ద ఎత్తున పోలీసు బలగాలు అక్కడికి చేరుకుని లాఠీచార్జి చేశాయి. కిందపడినవారికి సహాయక చర్యలు ప్రారంభించాయి. భారీగా జనం నిండిపోవడంతో అంబులెన్స్‌లు వారిని దాటుకుని సకాలంలో చేరుకోలేకపోయాయి. దీంతో గాయపడినవారిని చేతులపై ఎత్తుకుని సమీపంలోని వైదేహి ఆస్పత్రి వైపు పోలీసులు పరుగులు తీశారు. ఆసుపత్రిలో చికిత్స అందిస్తుండగానే నలుగురు మృతి చెందారు. శివాజీ నగర్‌లోని బౌరింగ్ ఆసుపత్రికి తరలించిన 24మందిలో ఏడుగురు మృతి చెందారు.

# రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 4**

భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు అందజేసిన వెంటనే భూ సమస్యలు పరిష్కారం చేస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు. జూన్ 20 వరకు నిర్వహించు రెవిన్యూ సదస్సు లలో భాగంగా లక్ష్మీదేవిపల్లి మండలం బంగారు చిలక గ్రామంలో నిర్వహిస్తున్న భూ భారతిలో భూ సమస్యలపై రైతులు ఇచ్చిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ రెవెన్యూ సదస్సులో భూ రికార్డులలో పేర్లు తప్పులు, భూమి విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్–బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించి భూ భారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపడుతారన్నారు. అలాగే నిర్దేశిత గడువు లోపు భూములు పరిష్కరిస్తారన్నారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తహసీల్దార్‌ను అదేశాంచారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కొత్తగూడెం ఆర్డీవో మధు, లక్ష్మీదేవిపల్లి తాసిల్దార్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 4**

కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా బుధవారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపర్డెంట్లు ఎండి. ముజాహిద్, రంగ ప్రసాద్, పొలిటికల్ పార్టీ నోముల రమేష్ బిజెపి, లక్ష్మణ అగర్వాల్ కాంగ్రెస్ పార్టీ, హమ్ ఆప్ ది పార్టీ రాంబాబు, ఎన్నికల సిబ్బంది నవీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కేబుల్ ఆపరేటర్ సమస్యలు పరిష్కరించాలి

## పోల్ టాక్స్ రద్దు చేయాలి అని వినతిపత్రం - పాలకుర్తి కేబుల్ ఆపరేటర్ల సంక్షేమ సంఘం

**తొలి సమయం తొర్రూరు జూన్ 4**

పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నందు ఈరోజు మర్యాదపూర్వకముగా కలిసి కేబుల్ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేయడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలో కేబుల్ టీవీ ప్రారంభం నుండి గత 45 సంవత్సరాలుగా తమ సొంత పెట్టుబడితో ప్రారంభించి ఒక పెద్ద పరిశ్రమగా ఏర్పాటు చేసుకొని తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యక్షంగా పరోక్షంగా సుమారు 50 వేల పైబడి కుటుంబాలు జీవిస్తున్నాయి వీరికి ఇది జీవనోపాధిగా మారింది ఇప్పటివరకు ఈ పరిశ్రమకు ప్రభుత్వాలు ఎలాంటి సహాయం అందించలేదు కేబుల్ ప్రసారాలను ఇంటింటికీ అందించుటకు కాను కరెంటు పోల్లకు వైర్లు కట్టినందుకు ప్రతి స్తంభానికి గ్రామపంచాయతీ పరిధిలో 15 రూపాయలు మునిసిపాలిటీ పరిధిలో 20 రూపాయలు ప్రతినెల కరెంటు బిల్లులో కలిపి బలవంతంగా వసూలు చేస్తున్నారు ఆయా గ్రామాలలో కేబుల్ ఆపరేటర్ల ఇట్టి బిల్లు వసూళ్లకు భరించలేక కేబుల్ నెట్వర్కులు మూసివేశారు ఫలితంగా కార్పొరేట్ కంపెనీలు డిటిహెచ్ లు సన్ డైరెక్ట్ లు ప్రజల మీద నెలసరి చార్జీలు భారం మోపుతున్నాయి ఫలితంగా వార్తా ప్రసారాలు వినోద కార్యక్రమాలలో ఎలాంటి ఆజామాసి ప్రభుత్వం చేతులలో లేకుండా పోతుంది మన తెలంగాణ సంస్కృతి కూడా కనుమరుగైపోతుంది



అలాగే దీనిపైనే ఆధారపడి జీవిస్తున్న సుమారు 50 వేల కుటుంబాలు జీవనాధారం కోల్పోయి రోడ్డున పడే పరిస్థితిలో ఉన్నది కావున దయామయిలైన మీరు పోల్ టాక్స్ రద్దు చేయుటకు ప్రభుత్వాన్ని విన్నవించి మా కేబుల్ ఆపరేటర్లకు సహాయ సహకారాలు అందించవలసిందిగా కోరుచున్నాము ఇట్టి కార్యక్రమంలో కేబుల్ ఆపరేటర్ల సంక్షేమ సంఘం పాలకుర్తి నియోజకవర్గం కేబుల్ టీవీ ఆపరేటర్లు జిల్లా నాయకులు పాల్గొన్నారు

# పేదింటి వివాహానికి పెద్దన్నల ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్



**బచ్చన్నపేట జూన్ 4 తొలి సమయం న్యూస్**

బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన చెక్క కల కనకయ్య కూతురు శిరీష శ్రీకాంత్ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి పెళ్లి కానుకగా 5000 ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్ పేద కుటుంబాలకు ఎన్నింటికో ఆర్థిక సాయం అందించడమే పనిగా పెట్టుకున్న శివకుమార్ గౌడ్ ను పలువురు అభినందించారు వివాహానికి హాజరైన వారిలో కురాము కనకయ్య యాట సత్తయ్య చెవిటి శ్రీకాంత్ ఉప్పరి రఘుపతి పసుల విట్టల్ ఖురాము రాములు యాట శ్రీనివాస్ చిలుక నరసయ్య పెరుమాండ్ల ఆనందం తదితరులు పాల్గొన్నారు

# సుజాతనగర్ నూతన తహసిల్దార్ కృష్ణ ప్రసాద్‌కి ఘన సన్మానం

## BRS పార్టీ సుజాతనగర్ మండల నాయకులు ఆధ్వర్యంలో ఘన సన్మానం



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 4**

సుజాతనగర్ మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లావుడియా సత్యనారాయణ నాయక్ ఆధ్వర్యంలో సుజాతనగర్ తాసిల్దారుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కృష్ణ ప్రసాద్ కి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ సుజాత నగర్ ప్రాంతంలో అనేక పేద నిరక్షరాస్యులు వారి వివిధ అవసరాల నిమిత్తం తమని స్వయంగా కలిసే ధైర్యం చేయలేక దళారులను ఆశ్రయించడం వల్ల పేదల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని దోపిడీలకు అవకాశం ఏర్పడుతుందిని కావున తమరు సహృదయంతో స్వీకరించి వెంటనే పరిష్కరించాలని తద్వారా దళారులకు అడ్డుకట్ట వేసి సుపరిపాలన చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో%దీ=ూ% పార్టీ సుజాతనగర్ మండలం ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ నాయక్,బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పెద్ద మల్ల నరేందర్ ప్రసాద్ , %దీ=ూ% పార్టీ సర్వారం గ్రామపంచాయతీ అధ్యక్షులు మాలోత్ భీముడు నాయక్ , మాలోత్ రాందాస్ , మాలోత్ కుమార్ గూగులోతు సత్యనారాయణ బానోత్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొని ఎమ్మార్వో ని శాలువాతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి డి ఎస్ రెడ్యా నాయక్

**తొలి సమయం దంతాలపల్లి జూన్ 4**



తెలంగాణ ఉద్యమకారుడు ఉమ్మడి నరసింహుల పేట బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండి ఖాజామీయ సతీమణిమహమ్మద్ సాబేర బేగం స్వర్గస్తులైనందున ఆమెపార్థివదేహానికి నివాళి అర్పించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యేడి ఎస్ రెడ్యానాయక్. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సీనియర్ నాయకులు బండ బిక్షం రెడ్డి గారు మండల యూత్ మాజీ అధ్యక్షుడు బండి రమేష్ గారు మాజీ ఉప సర్పంచ్ కర్ల నాగన్న మాజీ దేవస్థానం చైర్మన్ బొల్లం రమేష్ కార్యకర్తలు పెండెం యాదగిరి సన్నటి సమ్మయ్య గండి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి -షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

## హాజరైన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొలి సమయం కొడకండ్ల జూన్ 4**

దేవరుప్పుల, జనగాం జిల్లా:పాలకుర్తి నియోజకవర్గంలోని దేవరుప్పుల మండల కేంద్రంలోని తిరుమల గార్డెన్ ప్రాంగణంలో బుధవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో, మండలానికి చెందిన వివిధ గ్రామాల 17 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి షాదీ ముబార్ పథకాల కింద రూ. 17,01,972 విలువైన చెక్కులను పంపిణీ చేశారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి లబ్ధిదారులను స్వయంగా అభినందించి, వారితో చర్చించి ఆశీర్వచనాలు అందజేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న కళ్యాణలక్ష్మి %�santa% షాదీ ముబారక్ పథకాల ద్వారా పేద ప్రజలకు వివాహ సమయంలో ఆర్థిక భారం తగ్గించడమే లక్ష్యంగా పనిచేస్తోంది. ఈ చెక్కులు లభించడంతో లబ్ధిదారుల జీవితాల్లో ఆర్థిక స్థిరత్వానికి ఇది సహకరిస్తుందని ఆశిస్తున్నాం అని పేర్కొన్నారు..కార్యక్రమంలో దేవరుప్పుల మండల అధ్యక్షులు, తహసిల్దార్,



స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి, కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..

# వరంగల్‌లో జర్నలిస్ట్ రజిని గృహ ప్రవేశం

## పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి



**తొలి సమయం తొర్రూరు జూన్ 4**

వరంగల్ నగరంలో రజిని న్యూస్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమం శుభంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి హాజరై, రజిని దంపతులకు గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ “ఒక మహిళా జర్నలిస్ట్‌గా రజినిసేవలు ప్రశంసనీయం. మంచి పేరుతో సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. నూతన గృహంతో మీ జీవితంలో మరింత ఆనందం, శాంతి, శుభం అలవడాలని కోరుకుంటున్నాం అని అన్నారు..గృహప్రవేశ వేడుకలో పలువురు జర్నలిస్ట్‌లు, కుటుంబసభ్యులు, సన్నిహితులు, పాల్గొని వేడుకను మరింత ఆనందోత్సాహంగా మార్చారు. రజిని దంపతులు తమ కుటుంబానికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు..

# 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

## నితిన్ ఫౌండేషన్ లో బాల బాలికలకు యోగా పోటీలు

**తొలి సమయం తొర్రూరు జూన్ 4**



తోరూర్ నందుగల నితిన్ ఫౌండేషన్ నందు 15 సంవత్సరాల లోపు బాల బాలికలకు యోగా పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం తొర్రూర్ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల సీనియర్ వైద్యాధికారి మరియు ఆయుష్ మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి డాక్టర్ పి కిరణ్ కుమార్ యోగా శిక్షకులు స్పందన మురళీకృష్ణ సహకారంతో నిర్వహించారు. చిన్నతనం నుంచే యోగా జీవనశైలి మరియు యోగాభ్యాసంతో పిల్లల మానసిక శారీరక వికాసం చాలా చక్కగా జరుగుతుందని, భావితరాల్లో ఉత్తమ పౌరులుగా వీరు నిలుస్తారని డాక్టర్ కిరణ్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న వందేమాతరం ఫౌండేషన్ అధ్యక్షులు రవీందర్ రావు మాట్లాడుతూ యోగ ప్రాముఖ్యతను వివరించారు. యోగ అభివృద్ధికి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు. ఈ పోటీలలో 56 మంది పిల్లలు పాల్గొనగా, తొర్రూర్ రిక్షా కాలనీకి చెందిన ప్యాట్రిక్ మొదటి బహుమతి సాధించాడు. దుబ్బ తండకు చెందిన సాకేత్ ద్వితీయ స్థానాన్ని వందేమాతరం ఫౌండేషన్కు చెందిన రేవంత్, మణికృత్ తృతీయ కన్సోలేషన్ బహుమతులు సాధించారు. 21వ తేదీన జరగబోయే యోగా దినోత్సవ వేడుకల్లో ఈ పిల్లలకు బహుమతి ప్రధానం చేయబడుతుంది. డాక్టర్ పి కిరణ్ కుమార్ సీనియర్ వైద్యాధికారి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల తొర్రూర్ మరియు మహబూబాబాద్ జిల్లా ఆయుష్ ఇంచార్జ్ లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## గీతా కార్మికుల కుటుంబాలలో వెలుగులు నింపడానికి

# కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది

## మాజీ ఎమ్మెల్సీ "కొండా మురళి

**తొలి సమయం వరంగల్ జూన్ 4**

ఈరోజు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ఉర్సు గుట్ట కరీంబాద్ లోని లక్ష్మీ కన్వెన్షన్ హాల్లో గౌడ సంఘం సోదరులు నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మొదటగా గౌడ సంఘం సోదరులు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావుని శాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో కులవృత్తులకు పెద్దపీట వేశారని, కులవృత్తులను ప్రోత్సహించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి తెలిపారు. గీతా కార్మికులు ప్రమాదాల బారిన పడి ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకున్నారని అలాంటివి ఇకముందు జరగకుండా ఉండటం కోసం ప్రభుత్వం వెనకబడిన తరగతుల శాఖ తరపున గీతా కార్మికులకు శిక్షణ అందించడంతో పాటు ఉచితంగా కాటమయ్య కిట్లను పంపిణీ చేశారని తెలిపారు. ఈ కాటమయ్య కిట్లు గీతా కార్మికులకు ఆత్మస్థైర్యం ఇస్తాయన్నారు ప్రమాదాల బారిన పడకుండా కాపాడుతాయని తెలిపారు. గీత గుత్తిలో చెట్లపై నుండి పడి ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని ఎంతోమంది శాశ్వత అంగవైకల్యం పొందాలని అలాంటి సంఘటనలు ఇకముందు పురావృతం కాకుండా ఉండటం కోసం ఎక్సైజ్ శాఖ



గీత కార్మికులకు శిక్షణ ఇచ్చి కాటమయ్య కిట్లను పంపిణీ చేశారని కొండా మురళి తెలిపారు. గీత కార్మికుల కుటుంబాలలో వెలుగులు నింపడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి తెలిపారు.

# రాష్ట్రంలోని గుడుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నం

## ఎండోమెంటు శాఖ మంత్రి కొండా సురేఖ



**తొలి సమయం వరంగల్ జూన్ 4**

వరంగల్ రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. బుధవారం మంత్రి సురేఖ భద్రకాళి దేవస్థానంలో పలు శంకుస్థాపనలు చేశారు.వేద పాఠశాల నిర్మాణం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు.వేద పండితుల కోసం నూతనంగా నిర్మించ తలపెట్టిన వేద పాఠశాల కోసం కోటి 30 లక్షల రూపాయలతో మంజూరు చేసి శంకుస్థాపన చేసినట్టు వివరించారు. వేద పాఠశాల పూర్తిస్థాయిలో నిర్మాణం జరిగితే ఇక్కడి నుంచే చాలామందిని చదివించి దేవాలయాల్లోకి పురోహితులుగా, పండితులుగా పంపే అవకాశం ఉంటుందన్నారు. భద్రకాళి టెంపుల్ డెవలప్మెంట్ విషయంలో మాడ విధులకు రూ. 10 కోట్లు కూడా(%ఖఖణూ%) నుంచి, రూ. 20 కోట్లు ఎస్ డి ఎఫ్ నుంచి ఇచ్చినట్టు వివరించారు. దాదాపు రూ. 30 కోట్లతో మాడ వీధులు, రాజగోపురాలకు శంకుస్థాపన చేసినట్టు చెప్పారు. భక్తుల రద్దీ పెరుగుతున్న విషయంలో తొక్కిసలాట కాకుండా ఉండాలని ఈ సమగ్ర ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. దేవాదాయ భూములను ఎవరైనా ఆక్రమించుకుంటే ఖాళీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. కాగా, భద్రకాళి టెంపుల్ కి గత 11 సంవత్సరాలుగా ఈ దేవాలయానికి కమిటీ లేదని మంత్రి నొక్కి చెప్పారు. అయితే, ఆ కమిటీని త్వరలోనే వేయబోతున్నామని ఈ సందర్భంగా మంత్రి సురేఖ గుర్తు చేశారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**తొలి సమయం వరంగల్ జూన్ 4**



భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలనిజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు.బుధవారం వరంగల్ మండలం యెనుమాముల, ఖిలా వరంగల్ మండలం అల్లిపూర్ గ్రామాలలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటికే వర్ధన్నపేట మండలంలో పైలెట్ ప్రాతిపదికన రెవెన్యూ సదస్సులు జరిపి, క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేశామని అన్నారు. ప్రస్తుతం జిల్లాలోని 12 మండలాలోని రెవెన్యూ గ్రామాలలో ఈ నెల 20వ తేదీ వరకు సదస్సులు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. తహసీల్దార్,నాయబ్ తహసీల్దార్ల నేతృత్వంలో రెండు బృందాలను నెలకొల్పి, ప్రతి రోజు ప్రతి మండలంలో రెండు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు జరిపేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు.భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్స్ లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బిలో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ ఆయా గ్రామాలలో అధికారులు ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందన్నారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలన జరిపి, సమగ్ర నిర్వహణకుఅధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో తహశీల్దార్లు ఇక్బాల్, నాగేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

## వ్యవసాయ శాఖ దంతాలపల్లి

**తొలి సమయం దంతాలపల్లి మండలం జూన్ 4**

దంతాలపల్లి మండల కేంద్రంలో గల రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలోతేదీ 05.06. 2025 గురువారం రోజున ఉదయం 9.30 గం లకు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం నుండి శాస్త్రవేత్తలు రావడం జరుగుతుంది,కావున ఈ కార్యక్రమానికి రైతు సోదరులందరూ తప్పకుండా హాజరై నూతన సాగు మెలకువలను నేర్చుకొని వారి సలహాలు సూచనలు తీసుకోవాల్సిందిగా మనవి.వ్యవసాయ శాఖ ఎ ఇ ఒ దీక్షిత్ తెలిపాడు.

## రెవెన్యూ సదస్సులను ప్రజలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి

### తహశీల్దార్ కె.రాజు

### రెవెన్యూ సదస్సులో పిర్యాదులను స్వీకరణ



**తొలిసమయం కొత్తగూడ( జూన్4)**

ఏజెన్సీ మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో నిర్వహిస్తున్న ప్రజలు రెవెన్యూ సదస్సులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడ తహసీల్దార్ కె.రాజు అన్నారు.. బుధువారం మండలంలోని సాదిరెడ్డిపల్లి, ఎద్దులపల్లి, నీలంపల్లి ,గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గోని పిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్బంగా తహశీల్దార్ రాజు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నరెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని, భూ సమస్యల పరిష్కరం కోసమే రెవెన్యూ సదస్సులు అని ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ పరమేష్అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

### తహశీల్దార్ కె రాజు

### విత్తనాల షాపులపై అధికారుల తనిఖీలు




**తొలిసమయం కొత్తగూడ జూన్ 04**

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు అని తహశీల్దార్ కె రాజు అన్నారు. బుధువారంమహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలోని ఎరువులు, విత్తనాల దుకాణాలపై మండల టాస్క్ఫోర్స్ అధికారులు తహశీల్దార్ కె .రాజు, ఎస్సై కుశ కుమార్, వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్ కుమార్లు తనిఖీలు చేపట్టారు. దుకాణాల్లో ఉన్న ఎరువులు, విత్తనాల స్టాక్ను అధికారులు పరిశీలించారు. అలాగే డీలర్ల లైసెన్సులు, లేబులింగ్, స్టాక్లను పరిశీలించారు.ఈ సందర్బంగా ఎస్సై కుశ కుమార్ మాట్లాడుతూ... డీలర్లు, రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలని సూచించారు. ఎరువులు, విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో ఆర్ ఐ పరమేష్, రెవిన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన జోష్‌తో కొత్తగూడ బీజేపీ మండల కార్యవర్గం ఎన్నిక



**తొలిసమయం కొత్తగూడ జూన్ 04**

కొత్తగూడ మండల బీజేపీ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, ఎన్నికల ఇంచార్జ్ విజయచందర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు యాదగిరి మురళి ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకొని ఈ సందర్బంగా బోనాల ప్రవీణ్ చారి, వజ్జ రవి ప్రధాన కార్యదర్శులుగా, సారంగపాణి, శ్రీను, నర్సయ్య, కొమ్మలు ఉపాధ్యక్షులుగా ఎంపికయ్యారు. కార్యదర్శులుగా బిందుజా, అశోక్, భాగ్యమ్మ, కవిత,పరుశురాం కోశాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. సభ్యులుగా కుమార్, రాములు, శ్రీను తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమం లో గిరిజన మోర్చా రాష్ట్ర కన్వీనర్ బోడ నవీన్ నాయక్, నాయకులు యాకయ్య, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్చార్జీ మీనాక్షి నటరాజన్‌తో తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఛైర్మన్ జంగా భేటి

### పీసీసీ అబ్జర్వర్ల బేటీ లో పాల్గొన్న తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఛైర్మన్ జంగా రాఘువ రెడ్డి



**తొలి సమయం వరంగల్ జూన్ 4**

హైదరాబాద్ బుధవారం గాంధీ భవన్ లో తెలంగాణ రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్చార్జీ మీనాక్షి నటరాజన్ పీసీసీ అబ్జర్వర్లతో భేటీ అయ్యారు.ఈ సమావేశంలో మంచిర్యాల జిల్లా ఇన్చార్జీ గా వెల్లిన తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఛైర్మన్ జంగా రాఘువ రెడ్డి జిల్లాలో పార్టీ పనితీరు పై రిపోర్ట్ అందజేశారు.మండల ఇన్ చార్జీ,స్థానికంగా పార్టీ బలోపేతం కావాడని కావల్సిన సూచనలు ఇన్ చార్జీ నటరాజన్ కు జంగ రాఘువ రెడ్డి అందజేశారు.జై బాపు–జై బీం.. జై సంవిధాన్ కార్యక్రమాలు రామగుండం,మంథని నియోజకవర్గాల నిర్వహించిన వాటిపై రాష్ట్ర పార్టీ వ్యవహారా వ్యవహారాల ఇన్చార్జీ మీనాక్షి నటరాజన్ కు ఆయిల్ ఫెడ్ ఛైర్మన్ జంగా రాఘువ రెడ్డి అందజేశారు.క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కావాలంటే పాత క్యాడర్ ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయిల్ ఫెడ్ ఛైర్మన్ జంగా రాఘువ రెడ్డి మీనాక్షినటరాజన్ దృష్టి కి తీసుకెళ్లారు.

## ప్రజా పాలన పశ్చిమ నియోజకవర్గ పలు అభివృద్ధి కార్యక్రమాలు



**తొలి సమయం వరంగల్ జూన్ 4**

ప్రజా పాలన–పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ఈ రోజు 50 వ డివిజన్ హంటర్ రోడ్డు,విష్ణు ప్రియ గార్డెన్స్ విద్యుత్ నగర్ లో రూ.15 లక్షలతో కాలనీలో అంతర్గత రోడ్డు మారుతూ సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులను శంకుస్థాపన మరియు నీలిమ జంక్షన్ నుంచి తెలంగాణ జంక్షన్ వరకు రూ.43.00 లక్షలతో నిర్మాణం కొరకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ౦తక ముందు స్థానికంగా ఉన్న వెంకటేశ్వర ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.శంకుస్థాపన చేసిన పనులను సత్వరంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.స్థానిక కాలనీ వాసులు జంక్షన్ వెడల్పు చేయాలని కోరగా అధికారులు వాటిని పరిశీలించి కావాల్సిన అనుమతులు,విది విధానాలను రూపొందించాలని సూచించారు.అనంతరం వరంగల్ నగర సుప్రసిద్ధ ఆలయం శ్రీ భద్రకాళి అమ్మవారి వేద పండితుల కోసం నూతనంగా నిర్మించ తలపెట్టిన వేద పాఠశాల భవన నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావుని కలిసిన ఓరుగల్లు నేతలు



**తొలి సమయం వరంగల్ జూన్ 4**

మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట శాసనసభ్యులు శ్రీ తన్నీరు హరీష్ రావుని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు,బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఛైర్మన్లు మర్రి యాదవ రెడ్డి, నాగుర్ల వెంకటేశ్వర్లు, నాయకులు భరత్ కుమార్ రెడ్డి కలిశారు. హైదరాబాద్ నానక్ రామ్ గూడ లోని హరీష్ రావు ఇంటి వద్ద బుధవారం రోజున మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారికి పూల బొకే ఇచ్చి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# రేషన్ షాప్ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**తొలి సమయం వరంగల్ జూన్ 4**

రేషన్ షాపుల ద్వారా సకాలంలో వినియోగదారులకు రేషన్ బియ్యం ఇతర వస్తువులు పంపిణీ చేయాలని ఎప్పటికప్పుడు సంబంధిత రికార్డులను నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.బుధవారం వరంగల్ మండలంలోని ఏనుమాముల భూభారతి గ్రామసభలో పాల్గొని తిరిగి వెళుతున్న క్రమంలో వరంగల్ మండలంలోని బాలాజీ నగర్ లో చౌక ధరల దుకాణం వద్ద ఎక్కువ మంది గుమ్మిగూడి ఉనట్లు గమనించిన కలెక్టర్ వెంటనే తన వాహనాన్ని ఆపి బాలాజీనగర్ రేషన్ షాప్ ను తనిఖీ చేశారు. ఎండాకాలం దృష్ట్యా వినియోగదారులకు ఇబ్బందులు కలుగకుండా వారి సౌకర్యార్థం ప్రతిరోజు 15 చొప్పున టోకెన్లు ముందుగానే అందజేసి క్రమ పద్ధతిలో బియ్యం, ఇతర వస్తువులు పంపిణీ చేయాలని డీలర్ ను కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం 3 నెలల బియ్యం ఒకేసారి అందిస్తున్న నేపథ్యంలో బయోమెట్రిక్ ద్వారానే రేషన్ పంపిణీ జరగాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ వినియోగదారులతో నేరుగా మాట్లాడుతూ రేషన్ సక్రమంగా అందుతున్నదా అని అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం నాణ్యతను పరిశీలించారు.పేదవారికి కూడా సన్న బియ్యం పంపిణీ చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం సన్న బియ్యం కార్యక్రమం పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని, పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తప్పవని రేషన్ డీలర్ ను హెచ్చరించారు. షాప్ కు సంబంధించిన స్టాక్ వివరాలు బోర్డులు, ఫ్లెక్సీల ద్వారా ప్రజలకు కనిపించే విధంగా ప్రదర్శించాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

# పి ఎం ఎస్ ఎస్ వై సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి బలోపేతానికి కృషి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**శాశ్వత ప్రాతిపదికన మౌళిక సదుపాయాల కల్పనకు వెంటనే నివేదిక సమర్పించాలని**

**అధికారులకు ఆదేశించిన కలెక్టర్**

**తొలి సమయం వరంగల్ జూన్ 4**

రోగులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు పి ఎం ఎస్ ఎస్ వై సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో శాశ్వత ప్రాతిపదికన అవసరమగు మౌళిక సదుపాయాల కల్పనకు వెంటనే నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.బుధవారం కేఎంసీలోని పి ఎం ఎస్ ఎస్ వై సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా సందర్శించి హాజరు రిజిస్టర్ పరిశీలించి, ఆలస్యంగా విధులకు విధులకు హాజరై ఇద్దరు డాక్టర్లు, హెడ్ నర్స్ నుండి సంజాయిషీ కోరాలని పర్యవేక్షకులను ఆదేశించారు.ఆసుపత్రి మొత్తం డాక్టర్లు, అధికారులతో కలియతిరిగి ఆసుపత్రికి కావలసిన అవసరాల గురించి ఆరా తీశారు.అందుతున్న వైద్య సేవల గురించి రోగులను నేరుగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో శానిటేషన్, సివిల్, ఎలక్ట్రికల్, వాటర్, ఎక్విప్మెంట్, తదితర సమస్యలను అధిగమించుటకు, వివిధ విభాగాల ప్రభుత్వ ఇంజనీరింగ్ అధికారులతో నియమించిన బృందం, పీఎంఎస్ఎస్ వై ఆసుపత్రిలో శాశ్వత ప్రాతిపదికన అవసరమగు సదుపాయాల కల్పనతో పాటు ఎంజీఎం ఆసుపత్రిలో అత్యవసరంగా కావలసిన అవసరాలపై క్షేత్రస్థాయిలో కూలంకషంగా పరిశీలించి జూన్ 6వ తేదీ నాటికి నివేదిక సమర్పించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఫార్మసీలో ఈ ఔషధీ ప్రకారం మందుల నిల్వలను పరిశీలించారు. ఆసుపత్రిలో హీటింగ్ వెంటిలేషన్ ఏర్ కండిషన్ సిస్టం



మరమ్మత్తులతోపాటు ఆపరేషన్ థియేటర్లలో ఏయిర్ కండిషన్లు ఏర్పాటు చేయాలని,5 అంతస్తులు గల ఆపరేషన్ థియేటర్ జూన్ 10వ తేదీ లోగా రోగులకు సేవలు అందించుటకు అందుబాటులోకి రావాలని ఆదేశించారు.డయాలసిస్ కేంద్రంలో అదనంగా పెంచిన ఏడు పడకలు, బ్లడ్ ప్యూరిఫైయింగ్ థియేటర్, రోగులు వారి అటెండెన్స్ ల కొరకు షెడ్, ఇందిరా మహిళా క్యాంటీన్ ను ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కేఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి, డాక్టర్ మురళి,జడ్పీ సీఈఓ రామిరెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి పుష్పలత,ఎన్పిడిసిఎల్ ఎస్ ఈ గోపాల్ రెడ్డి టీజీ ఈడబ్ల్యూఐడిసి, టీజీఎంఐడిసి, ఇరిగేషన్ శాఖల ఈ ఈ లు ప్రసాద్ రవీందర్ సునీత, సంబంధిత శాఖల అధికారులు డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి చెరువు మత్తడి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



**తొలి సమయం వరంగల్ జూన్ 4**

హనుమకొండ భద్రకాళీ చెరువు మత్తడి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సాగునీటి పారుదల శాఖ అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. బుధవారం హనుమకొండ కాపువాడ సమీపంలోని భద్రకాళి చెరువు మత్తడి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. భద్రకాళి చెరువు అవుట్ ఫ్లో స్ట్రక్చర్ నిర్మాణ పనుల పురోగతి గురించి సాగునీటి పారుదల శాఖ డిఈ మధుసూదన్ రెడ్డి, ఏఈ వేణుగోపాల్ జిల్లా కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భద్రకాళి చెరువు అవుట్ ఫ్లో స్ట్రక్చర్ నిర్మాణ పనుల్లో మిగతా పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు.ఈ సందర్భంగా హనుమకొండ నాయబ్ తహసిల్దార్ రంజిత్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో

**మామునూర్ ఎయిర్పోర్ట్ ఏర్పాటుకు భూసేకరణపై సమావేశంలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన డిస్టిక్ లెవెల్ ల్యాండ్ నెగోషియేషన్ కమిటీ సమావేశం జరిగింది**



**తొలి సమయం వరంగల్ జూన్ 4**

ఈ నెగోషియేషన్ కమిటీ సమావేశంలో ఎయిర్పోర్ట్ నిర్మాణంలో వ్యవసాయ భూమి కోల్పోయిన రైతుల భూముల పరిహారం చెల్లింపు పై రైతులతో చర్చించడం జరిగింది.మామునూరు ఎయిర్పోర్టు ఏర్పాటులో 220 ఎకరాల భూసేకరణకు ప్రభుత్వం ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని, ఇట్టి భూములకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతననేగోసియేషన్ కమిటీ కాన్సెంట్ అవార్డుగా ఎకరానికి కోటి 20 లక్షల రూపాయలు నిర్ణయించింది. ప్రభుత్వ%శీ% అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న విమానాశ్రయ నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించిన ధరకు రైతులు అంగీకరించి సహకరించాలని కలెక్టర్ తెలిపారు.గుంటూరు పల్లి రైతులు కొత్తగా రోడ్ ఏర్పాటు చేయాలని కోరగా అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి నివేదికను తయారు సచేసుకొని జిల్లా ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ అన్నారు.నేడు (ఈ నెల 5వ తేదీన)లిమధ్యాహ్నం 3 గంటలకు జిల్లా కలెక్టరేట్ లో విమానాశ్రయ నిర్మాణంలో వ్యవసాయేతర భూములు కోల్పోతున్న రైతులతో నేగోసియేషన్ కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఆదనవు కలెక్టర్, సంధ్యారాణి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ ఈఈలు రమేష్,శంకర్, తాహసిల్దార్ నాగేశ్వర్, ఇరిగేషన్ డిఈ మధుసూదన్ రెడ్డి,గుంటూరుపల్లి, నక్కలపల్లి, గాడిపెల్లి . రైతులు తదితరులు పాల్గొన్నారు

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101

### రాజకీయాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక

**అధికారులు ఒకటికి రెండుసార్లు పరిశీలించాకే లబ్ధిదారుల ఎంపిక జరిగింది**

**ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు మొదటి విడతలో రాని అర్హులకు రెండవ విడతలో అవకాశం వస్తుంది**





**తొలి సమయం వరంగల్ జూన్ 4**

నియోజకవర్గంలో ఇల్లు లేని నిరుపేదలకు పక్కా ఇల్లు ఇచ్చి వారి స్వంత ఇంటి కల సాకారం చేసే ప్రయత్నం చేస్తున్నానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. లింగాల ఘనపూర్ మండలం నెల్లుట్లలోని కేబీఆర్ గార్డెన్స్ లో మరియు రఘునాథపల్లి మండలం నమిలిగొండ లోని వెంకటేశ్వర గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన ఆయా మండలాల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లింగాల ఘనపూర్, రఘునాథపల్లి మండలాల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. అనంతరం ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 22వేల 500కోట్లతో 4లక్షల 50వెల ఇళ్ల నిర్మాణం చేపట్టిందని తెలిపారు. అందులో భాగంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో 175కోట్లతో 3వేల 500ఇల్లు నిర్మించబోతున్నట్లు వెల్లడించారు. ఇందులో ఒక్కో ఇంటికి 5లక్షల చొప్పున నాలుగు విడతలలో లబ్ధిదారులకు అందించనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా జరిగిందని అన్నారు. అధికారులు గ్రామాలలో లబ్ధిదారులను, గ్రామస్తులను వెంట పెట్టుకొని ఒకటికి రెండుసార్లు సర్వే చేసి ఎంపిక చేశారాని అన్నారు. నియోజకవర్గంలో మొత్తం 18వేల దరఖాస్తులు వస్తే 9వేల మందిని అర్హులుగా గుర్తించారాని తెలిపారు. అయితే అందరికీ ఒకేసారి ఇల్లు రావని, మొదటి విడతలో రాని వాళ్లకు రెండవ విడతలో అవకాశం వస్తుందని వివరించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధైర్యపడవద్దని అర్హులైన వారికీ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఎవరో చెప్పిన మాటలు విని ఆగం కావద్దని, కావాలని కొంత మంది రాజకీయం చేయాలని చూస్తున్నారని అన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు స్వంత ఇంటి కల సాకారం అవుతుండడం తో అది కొన్ని రాజకీయ పార్టీలకు నచ్చడం లేదని, మేము చేయలేనిది చేస్తున్నారనే అక్కసుతో అడుగడుగునా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని దీనిని ప్రజలు గమనించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరూ ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడిగితే నాకు చెప్పాలని వాళ్ళ పని నేను చూస్తానని చెప్పారు. అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడమే తన లక్ష్యం అని స్పష్టం చేశారు. నేను కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటినుండి అందరిని కలుపుకొని పోయే ప్రయత్నం చేస్తున్నానని, కాంగ్రెస్ నాయకులకే పెద్ద పీట వేస్తున్నాని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక విషయంలో నేను ఎక్కడా కూడా జోక్యం చేసుకోలేదని, పూర్తి బాధ్యత కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులకు, గ్రామ పార్టీ అధ్యక్షులకు, స్థానిక నాయకులకే అప్పగించానని అన్నారు. గతంలో ఎమ్మెల్యే ఇంటి దగ్గర రాసి పంపించేది అని కానీ ఇప్పుడు గ్రామంలో ఒకటికి రెండు అధికారులు సర్వే చేసి గ్రామస్తుల సమక్షంలో ఎంపిక జరిగిందని ఇంత పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ఎప్పుడూ జరగలేదని తెలిపారు. దీనిని కాంగ్రెస్ నాయకులు అనుకూలంగా మలచుకోవాలని సూచించారు. ఎక్కడా తప్పు చేయవద్దు, 10రూపాయలు తీసుకోవద్దని చెప్పారు. ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించే ప్రయత్నం చేయాలని అన్నారు. ఇల్లు ఇవ్వడం తోనే కాదు గృహ ప్రవేశం చేసే వరకు బాధ్యత తీసుకోవాలని సూచించారు. సన్న బియ్యం, ఇందిరమ్మ ఇల్ల పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని తెలిపారు. మనందరికీ తెలుసు రాష్ట్ర ప్రభుత్వంపై 8లక్షల కోట్ల అప్పు ఉందని, దానికి మిత్తిలు, వాయిదాలు చెల్లించాల్సి వస్తుందోని అన్నారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. 10 ఏళ్లలో ఏమీ చేయలేని వారు ఏడాదిన్నర లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. పార్టీని ఎవరు విమర్శించినా సమర్థవంతంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. వ్యక్తిగత హోదాలకు పోకుండా పార్టీ కోసం పని చేయాలని సూచించారు. జులై నెలలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీని బలోపేతం చేయడంతో పాటు చురుకైన కార్యకర్తలకు నాయకత్వం అందించెందుకు పార్టీ కృషి చేస్తుందని అన్నారు. పార్టీలో కొత్త, పాత అనేది లేదని ఎవరు పది మందిని కదిలిస్తారో, ఎవరు పది ఓట్లు సంపాదిస్తారో వారే నాయకులు అవుతారని తెలిపారు. నాయకత్వం తీసుకొని ఇంట్లో పడుకుంటాం అంటే నడవదని స్పష్టం చేశారు. మండల పార్టీ అధ్యక్షులు జడ్పిటిసి, ఎంపిపిలను, గ్రామ పార్టీ అధ్యక్షులు సర్పంచ్, ఎంపిటిసి లను గెలిపించె బాధ్యత తీసుకోవాలని సూచించారు. చురుకైనా నాయకత్వాన్ని ప్రోత్సహించాలని అన్నారు. రాబోయే రోజులలో పార్టీకి నమ్మకంగా పని చేసే నాయకత్వం అవసరం ఉందని తెలిపారు. నాకు కావాల్సింది పని చేసే వాళ్ళు, ప్రజల మన్ననలు పొందే వాళ్ళు మాత్రమేనని స్పష్టం చేశారు. గతంలో మన నియోజకవర్గంలోనే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు, దళితబంధుకు పోటీపడి 2లక్షలు, 3లక్షలు వసూలు చేశారాని, అదికూడా పెద్ద పెద్ద హోదాలలో ఉన్నవారేనని తెలిపారు. ఈ విషయం పత్రికలలో పతాక శీర్షికలో రాష్ట్రస్థాయిలో ప్రచురితం అయ్యాయని అలాంటి పరిస్థితి మనకు అవసరం లేదని అన్నారు. నేను తప్పు చేయను, చేయనివ్వను అని హెచ్చరించారు. నేను వ్యక్తుల కోసం పని చేయనని, ప్రజా సమస్యల కోసం మాత్రమే పని చేస్తానని, ప్రజలకోసం పని చేసే వారిని రాజకీయంగా ప్రోత్సహిస్తానని అన్నారు. మీరు ఎవరు తప్పు చేయవద్దు నాకు తప్పుడు పేరు తీసుకురావద్దు, అవినీతికి పాల్పడవద్దు నన్ను అబాసుపాలు చేయవద్దని కోరారు. మన లక్ష్యం ఒక్కటేనని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలి, పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం మాత్రమేనని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, ఆర్డీవో, తహసీల్దార్లు, ఎంపిడివోలు, ఇతర అధికారులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

### వర్షాకాల పంటల విత్తనాల కొనుగోలు విషయంలో

# రైతులు సరైన అవగాహన కలిగి ఉండాలి

**విత్తనాలు కొనుగోలు విషయంలో రైతులు తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు.ఏఓ నర్మదా**




**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 4**

సుజాతనగర్ మండల కేంద్రంలోని రైతు వేదిక నందు ప్రభుత్వం ఏర్పాటు చేసిన నాణ్యమైన విత్తనాలు వరి పేసరా, రైతులకు అందించే కార్యక్రమంలో(పి ఎస్ సి ఎస్) చైర్మన్ మండే వీర హనుమంతరావు చేతుల మీదుగా అందించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏవో నర్మదా మాట్లాడుతూ రైతులకు వర్షాకాలం పంట విత్తనాలు వరి, పేసరా మొదలగు విత్తనములు ప్రతి రైతుకు అందించే విధంగా కృషి చేస్తాము అంతే కాకుండా రైతులు కొనుగోలు చేసే విత్తనాలు నకిలీ విత్తనాలపై కనీసం అవగాహన లేదని నకిలీ పత్తి విత్తనాలు విక్రయించడంపై రైతులకు పలు సూచన చేశారు. ప్రస్తుత వానాకాలం పంటల సాగుకు అవసరమైన విత్తనాల కొనుగోలు విషయంలో రైతు సోదరులు సరైన అవగాహన కలిగి ఉండాలి తద్వారా భవిష్యత్తులో జరిగే పంట నష్టాలకు తగిన పరిహారాన్ని పొందవచ్చు అని రైతులకు సూచించారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన ఆదికృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి అన్నారు.నిర్ణీత ఫార్మాట్ లో ఉన్న బిల్లు (రసీదు) అనగా దుకాణదారుని అడ్రస్ పేరు సీడ్ లైసెన్స్ నంబరు జివిస్టి నంబరు మొదలగునవి ఉన్న రసీదును మాత్రమే రసీదుగా అంగీకరించాలి అన్నారు. కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలి రసీదు పై విత్తన కంపెనీ పేరు విత్తన రకంపేరు, లాట్ నెంబరు,గడువు తేదీ మరియు డీలర్ సంతకము తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలి.లూజుగా ఉన్న సంచులు మరియు పగిలిన పాకెట్లు డబ్బాల్లో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదు అని రైతులకు సూచించారు.గడువు దాటిన విత్తనాలను ఎట్టి పరిస్థితులలో కొనరాదు. కొనుగోలు చేసిన విత్తన ప్యాకెట్ సంచి డబ్బాలపై సీలు ఉందా లేదా అని సరిచూసుకోవాలి. విత్తన పాకెట్లపై ముద్రించిన సమాచారాన్ని బిల్లులో ఉన్న వివరాలతో సరిచూసుకోవాలి.బీటీ కాటన్ విత్తన ప్యాకెట్లపై జి ఈ ఏసి అప్రూవల్ నెంబర్ తేదీ మరియు సదరన్ జోన్ అనగా తెలంగాణ రాష్ట్రంలో సాగు చేయుటకు అనువైనదో కాదో విత్తన పాకెట్ పై ఉన్న సమాచారంలో సరి చూసుకోవాలి.విత్తన ప్యాకెట్ను బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవడం తద్వారా జన్యు స్వచ్ఛత లోపాల వల్ల లేదా మొలక శాతం తక్కువైనప్పుడు తగిన పరిహారం కోరే హక్కు రైతుకు ఉంటుందని రైతులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ శరత్, నరసింహ, ప్రనూష, గ్రామ రైతులు , పాల్గొన్నారు.

# విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

**ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడిని నియంత్రించాలి.**

**పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి బోనగిరి మధు.**



**మహబూబాబాద్ జూన్ 03:**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ గారికి పలు సమస్యలతో కూడిన పిడిఎస్యు జిల్లా ప్రతినిధి బృందం నెంబర్వన్ ఇవ్వడం జరిగింది. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల సంఘం పిడిఎస్యు వినతిపత్రం అందించిన అనంతరం పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి బోనగిరి మధు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి అధ్వానంగా ఉన్నది బడిబాట కార్యక్రమం మొక్కుబడిగా కొనసాగుతున్నది తక్షణమే ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించి విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా కార్యక్రమాలను రూపొందించాలని కోరారు. విద్యార్థులు లేరనే సాకుతో మూసివేత కు గురవుతున్న పాఠశాలలకు లోతైన పరిశీలన చేసి మూసివేత గురికాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.మరోపక్క ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా జిల్లా వ్యాప్తంగా పుట్టగొడుగుల్లా వెలిశాయనీ తమ ఇష్టానుసారం ఫీజులు దండుకుంటూ అంగు ఆర్భాటాలు చూపించే విధంగా పాంప్లెట్లు పట్టుకొని గ్రామాలపై దండయాత్ర వలె అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగిస్తున్నారనీ కానీ ఉన్నత అధికారులు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఉన్నత అధికారులు ఫీజుల దోపిడిని నియంత్రించి కార్పొరేటు ప్రైవేటు అనుమతులేని పాఠశాలలపై చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. వివిధ రకాలుగా టై బెల్టు బుక్స్ పేరుతో వసూలు చేస్తున్న జీరో దందాను నిలవరించాలని పేద మధ్యతరగతి కుటుంబాల పిల్లల తల్లిదండ్రులను అధిక భారం నుండి బయటపడే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు విజయ్ టౌన్ నాయకుడు శేఖర్ దీపక్ సుందర్ ఆసిఫ్ పాల్గొన్నారు.

## ప్రజా పాలనాలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగ రెడ్డి**



**మంచాల ప్రతినిధి,జూన్ 04:**

ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంచాల మండలానికి చెందిన 93 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రాజకీయాలకు అతీతంగా ప్రతి నిరుపేద కుటుంబానికి న్యాయం జరిగే విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి గుండెమోని జయమ్మ బైరిక రమాకాంత్ రెడ్డి ప్రేమాకర్ రెడ్డి చీమల జంగయ్య యాదవ్ ఎడమ నరేందర్ రెడ్డి జెనిగే వెంకటేష్ కావలి శ్రీనివాస్ మిద్దె శ్రీనివాస్ గౌడ్ కారింగుజంగయ్యగౌడ్ ముచ్చర్ల వెంకటేష్ మహేందర్ పెర్క మూర్తి పల్లాటి జయానందం ఎర్పుల రాజు బాలు నాయక్ గజ్జిఐలయ్య గుడ్డిమల్ల చంద్రయ్య బద్దుల బాలయ్య మార సురేష్ లొంగారి మల్లేష్ కందకట్ల జైపాల్ రెడ్డి కిషన్ నాయక్ వస్పరి కుమార్ కసరమోని రాజేష్ పాండాల శ్రీనివాస్ చేతల్ల సతీష్ రాచకొండ సురేష్ రావుల భాషయ్య కంబాలపల్లి బుగ్గరాములు దాసరమోని అశోక్ పూజరి ప్రభాకర్ నవీన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ను కలిసిన వనం హర్షిని చంద్రశేఖర్

**రామన్నపేట: జూన్ 04**



ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ను బుధవారం క మాజీ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వనం హర్షిని చంద్రశేఖర్ గాంధీభవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీలో యువజన కాంగ్రెస్ లో పని చేసిన వాళ్లకు నామినేటెడ్ పదవులలో అవకాశాలు ఇవ్వాలని వారిని కోరడం జరిగింది.